క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దాం



18వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఎస్ అఖిల్ అహ్మద్

కదిరి టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో కదిరిలో ముచ్చటగా మూడోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దామనివైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్ మక్బూల్ అహ్మద్ తనయుడు బీ.ఎస్.అఖిల్ అహ్మద్ ప్రజలను కోరారు.ఆదివారం పట్టణంలోని 18వ వార్డు కౌన్సిలర్ షాను ఆధ్వర్యంలో అఖిల్ ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ అహ్మద్,ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పరికి నజీమున్నీసా సాదిక్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, నాయకులు ఎస్.బాబా, ఖలీల్, హస్సు, సాధిక్, మస్తాన్, రోషన్, నిషార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తాడిమర్రిలో వైఎస్సార్‌సీపీ బహిరంగ సభ

తాడిమర్రి: మండల కేంద్రంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన సోమవారం వైఎస్సార్ సీపీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. తాడిమర్రిలో ఉదయం 9 గంటలకు జరగనున్న బహిరంగ సభలో ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రసంగిస్తారన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

చర్చి అభివృద్ధికి విరాళం



ఫాదర్ కు విరాళ నగదును అందిస్తున్న నాయకులు

ఎన్పీకుంట: టీ.ఎస్.పల్లిలోని షియోన్ ప్రార్థనా మందిరం అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బాలకృష్ణనాయుడు రూ.20 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన నివాసంలో స్థానిక నాయకులు వెంకటరామిరెడ్డి, సూర్య చేతుల మీదుగా చర్చి ఫాదర్ కు నగదును అందజేశారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం

రామగిరి: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపించుకుందామని ఎంపీపీ మీనుగ నాగరాజు, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని పేరూరు, పెద్దకొండాపురం, ఎంసీ.పల్లి, నసనకోట, మాదాపురం , రామగిరి, పోలేపల్లి, కుంటిమద్ది, గంతిమర్రి పంచాయతీల్లోని గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. సర్పంచులు రాజేష్, నరేంద్ర, సిద్ధన్న, రామ్మూర్తి, చెన్నకేశవరెడ్డి, ఓబిరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, జనార్ధన్, దాసరి మోహన్, రామాంజనేయులు, ఆదిరెడ్డి, జయచంద్రా రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మారుతీరెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతోనే బంగారు భవిష్యత్తు



ఎన్.పీ.కుంట పంచాయతీలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఎన్పీకుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఎన్.పీ.కుంట పంచాయతీలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శించి వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో వివరిస్తూ, బ్యాలెట్ నమూనా పత్రాలను చూపించి 'ఫ్యాన్' గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్, ఎంపీ అభ్యర్థి బోయశాంతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, ఉపసర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు షామీర్‌బాషా, అల్లాబక్షు, శ్రీరాములు, సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, గ్రామ కన్వీనర్లు అస్లం, వెంకటేశ్వర్లు, వాటర్‌షెడ్ చైర్మన్లు బయారెడ్డి, క్రిష్టారెడ్డి, మాజీ మండల కన్వీనర్ బాబాఫకృద్దీన్, మాజీ ఎంపీటీసీ గంగిరెడ్డి, నాయకులు శివశంకర్‌రెడ్డి, బావా, మహమ్మద్, భాస్కర్, రామచంద్ర, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఖత్నా

తనకల్లు: మండల కేంద్రంలో మౌలానా సాహెబ్ ఇంటి వద్ద జామియా ఖాద్రియా ముజఫర్ మదరసా, ఖాద్రీయా ఆస్తానా ఆధ్వర్యంలో ఆదివారం ముస్లిం చిన్నారులకు ఉచిత ఖత్నా నిర్వహించారు. ఖాద్రియా ముజఫర్ కమిటీ సభ్యులు మౌలానా సాహెబ్, మహబూబ్ బాషా చిన్నారులకు పంచె, గోధుమ పిండి, బెల్లం, మందులు అందజేశారు.

ఢిల్లీకి, లోకల్‌కు మధ్యే ఎన్నికలు



36,37,38 వార్డుల నుంచి 57 టీడీపీ కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- వైఎస్సార్‌సీపీలోకి 57 టీడీపీ కుటుంబాలు

ధర్మవరం అర్బన్: 'ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు ఢిల్లీలో ఉన్న వాళ్లకు... గల్లీలో తిరిగే కేతిరెడ్డికే, మీకు తోడుగా అండగా నిలబడే కేతిరెడ్డి కావాలా.. మనకు అందుబాటులో ఉండని ఢిల్లీ నాయకుడు కావాలా' అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ నేత చాంద్‌బాషా, కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి, నాయకులు హిదయ్‌తుల్లాల ఆధ్వర్యంలో 36, 37, 38 వార్డుల నుంచి 57 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరాయి. వారందరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో ఏ మూల ఏమి జరిగినా ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే తనకు మెసేజీలు పెడతారని, తాను వెంటనే వాటిని అధికారులకు పంపి పరిష్కరిస్తున్నాన్నారు. మెసేజ్ పెడితే పనిచేసేవాడు కేతిరెడ్డని, ఇంక పదిరోజులు దాటిపోతే ఫోన్లు కూడా ఎత్తని వ్యక్తి బీజేపీ అభ్యర్థన్నారు.

ఎన్నికల్లో కిక్ లేదు...

ఎన్నికలంటేనే కిక్ అని.. అలాంటిది ఇక్కడు కిక్ లేదని, ఎక్కడో ఢిల్లీ నుంచి వచ్చి ఎన్నికలు అయిపోగానే వెళ్లిపోయే వాళ్లతో ఏమి కిక్ ఉంటుందని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. టీడీపీ నాయకులు ఎవరి కోసం జెండాలు మోస్తున్నారో ఆలోచించాలన్నారు. సత్యకుమార్ లేకపోయినా తానుంటానని, తనను చూసి ఓటు వేయాలని పరిటాల శ్రీరామ్ చెబుతున్నారన్నారు. సత్యకుమార్ ఇక్కడ లేకపోతే సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని, టీడీపీ నాయకులు ఆలోచించుకోవాలన్నారు. ఢిల్లీ వ్యక్తి ఇప్పటి వరకు నాటకాలు చేస్తున్నాడని, ఈ వారంరోజులు ఇలాంటివి చాలానే జరుగుతాయన్నారు. సాధువులు కూడా వచ్చారంట, ఇలా అన్ని ప్రాంతాల నుంచి ప్రజలను దింపారన్నారు. అమిత్‌షా, చంద్రబాబు, కేంద్ర మంత్రులు, కర్ణాటక ఎమ్మెల్యేలు ఇలా ఎంతోమంది ధర్మవరానికి వస్తున్నారని, కాని కేతిరెడ్డిని ఒక్క ఇంచుకూడా కదిలించలేరన్నారు. సత్యకుమార్ బీసీ అంటున్నాడని, బీసీలకు బీజేపీ తరఫున ఏమి సాయం చేశాలో చెప్పాలన్నారు. మన ప్రాంతంలో బీజేపీ వల్ల ఏమి అభివృద్ధి జరిగిందో చెప్పాలన్నా స్పందించడం లేదన్నారు. పటాకులు, పూలు, మనుషులు చివరికి అభ్యర్థి కూడా బయట నుంచే వచ్చారని, పూలు వాడిపోతాయి, పటాకులు కాలిపోతాయి, అభ్యర్థి కూడా పారిపోతారన్నారు. సత్యకుమార్ ఢిల్లీలో ఏం చేస్తాడో, ఆయనది ఏ కులమో చెప్పాలని కోరినా ఇంత వరకూ చెప్పలేదన్నారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి, నీలూరి ప్రకాష్, చేనేత ప్రముఖులు సిద్ధిరాజేష్, గడ్డం శ్రీనివాసులు, కౌన్సిలర్ బ్రహ్మయ్య, నాయకులు తొండమాల రవి, పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, బడిమెల మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మరోసారి వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టండి

- ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్: జగనన్న సారథ్యంలోని ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం రావులచెరువులో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. జగనన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదల అభివృద్ధి కోసం అహర్నిశలూ కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను టీడీపీ నాయకులు, కార్యకర్తలకే అందించారన్నారు. గ్రామాల్లో నీరు చెట్టు పథకం కింద రూ.కోట ప్రజాధనాన్ని స్వాహా చేశారన్నారు. మే 13న జరిగే పోలింగ్‌లో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుకు తనతో పాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు ప్రతాప్‌రెడ్డి, పాటిల్ చెన్నక్రిష్టారెడ్డి, సీనియర్ నేతలుసానే నరసింహారెడ్డి, చిగిచెర్ల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ సులక రామయ్య, సచివాలయాల కన్వీనర్ పోతుకుంట శ్రీనివాసరెడ్డి, రవీంద్రారెడ్డి, జయచంద్రారెడ్డి, వెంకటలింగారెడ్డి, చిరువర్ధన్‌రెడ్డి, కులశేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి. హరి, వెంకటనారాయణరెడ్డి, చాపట్ల నారాయణరెడ్డి, సత్యంరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, రామలింగారెడ్డి, సతీష్ రెడ్డి, వీరనారప్ప, ప్రకాష్‌రెడ్డి, మహిధర్, ఎం, శంకర్,యేసయ్య, నందకిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి జగనన్న



22వ వార్డులో ప్రచారం చేస్తున్న దిల్షాద్ పర్వీన్

కదిరి టౌన్: మహిళా పక్షపాతి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ అహ్మద్ సతీమణి బీ.ఎస్.దిల్షాద్ పర్వీన్ ప్రజలను కోరారు.ఆదివారం పట్టణంలోని 22వ వార్డు కౌన్సిలర్ సీఏ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఆమె ప్రచారం చేశారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మక్బూల్‌తోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా సాదిక్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగాదేవి, మున్సిపల్ మాజీ చైర్మన్ వేమల ఫర్హానా ఫయాజ్, వార్డు సచివాలయ కన్వీనర్ పాజిల్, చెన్నూర్ అంజర్ చెన్నూర్ అనస్, సలాం, నాయకులు అల్లబకాష్, బక్షు, అలీ, ఇంతియాజ్, సమీవుల్లా, ఫైరోజ్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్: కొండమనాయిని పాళ్యంలో ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ లింగాల శివశంకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మక్బూల్‌తోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ లింగాల మధుసూదన్‌రెడ్డి, సర్పంచు రాఘవేంద్ర పాల్గొన్నారు.



కొండమనాయిని పాళ్యంలో ప్రచారం చేస్తున్న లింగాల శివశంకర్‌రెడ్డి

ఆదరించండి...అండగా ఉంటా



బాబేనాయక్‌తండాలో మాట్లాడుతున్న బీఎస్ మక్బూల్ అహ్మద్



బీఎస్ మక్బూల్‌ను భుజంపై మోస్తున్న అభిమానులు

- కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్
- రోడ్ షోకు అనూహ్య స్పందన

తనకల్లు: ఎన్నికల్లో తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్ని వేళలా అండగా ఉంటానని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ అన్నారు. మల్లిరెడ్డిపల్లి, తవళం, కొర్తికోట పంచాయతీల్లో గ్రామాల్లో ఆదివారం ఆయన రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రోడ్ షోకు ప్రజల నుంచి అనూహ్య స్పంన లభించింది. మహిళలు హారుతులు పట్టి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఎస్ మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలూ కృషి చేస్తున్నారన్నారు. విశ్వసనీయతకు మారు పేరు జగనన్న అని, ఆయన చెప్పారంటే ఖచ్చితంగా చేస్తారనే నమ్మకం ప్రజల్లో బలంగా ఉందన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ పట్టం కడితే మరింత సంక్షేమం, అభివృద్ధి చేస్తామన్నారు.

బాబువి బూటకపు హామీలు..

చంద్రబాబు మరోసారి బూటకపు హామీలతో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని, ఆయన మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని మక్బూల్ విమర్శించారు. గతంలో 600 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఆ తరువాత మేనిఫెస్టోనే మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న ప్రభుత్వంలో పథకాలన్నీ నేరుగా ఇంటికే వస్తాయన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పథకాలు కాదు కదా కనీసం చిన్న సర్టిఫికెట్ కావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. టీడీపీకి ఓటు వేస్తే ఇప్పుడు అమలు అవుతున్న సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే మరోసారి జగనన్న సీఎం అయితేనే సాధ్యమని తెలిపారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో తనతో పాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ ' ఫ్యాన్' గుర్తుకు ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, మైనార్టీ నాయకులు సాదత్ అలీఖాన్, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచులు శైలజ, శ్రీనివాసులు, ఎంపీటీసీలు శ్రీనివాసులు, ఆదినారాయణ, యువనేత గిరిష్‌కుమార్ రెడ్డి,నాయకులు అమూల్యనాథ్‌రెడ్డి, బైక్ భాస్కర్ రెడ్డి, ఉమా మహేశ్వర్‌రెడ్డి, శివశంకర్, రాజారెడ్డి, ఆదిశేషారెడ్డి, శ్రీనివాసులునాయుడు, గణేష్‌రెడ్డి, శ్రీకంఠారెడ్డి, సంజీవరెడ్డి, లాయర్ ఫైజుల్లా, చిదానందరెడ్డి, అశోక్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బీఎస్ తబ్రేజ్, బీఎస్ కలాం, బాల్‌రెడ్డి, తబ్రేజ్, రెడ్డిశేఖర్‌రెడ్డి, సర్వేశ్వరరెడ్డి, నాగార్జునరెడ్డి, సిద్దారెడ్డి, బాబాఫకృద్దీన్, రహంతుల్లా, ముస్తఫా, పూల శీనా, రామమోహన్‌రెడ్డి, బీరప్ప, భానుప్రకాష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కుటాగుళ్లలో మక్బూల్‌కు బ్రహ్మరథం

కదిరి టౌన్: కుటాగుళ్లలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌కు ఆ గ్రామ అభిమానులు బ్రహ్మరథం పట్టారు. ఆదివారం పార్టీ యువనేత కేవీ ప్రణీత్‌రెడ్డి ఆధ్వర్యంలో మక్బూల్‌తోపాటు హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ ప్రచారం చేపట్టారు. అభిమానులు ఎమ్మెల్యే అభ్యర్థిని భుజాలపై మోశారు. ఇంతటి అభిమానం చూపిస్తున్న మీ అందరికీ జీవితాంతం రుణపడి ఉంటామని ఆయనరు. రాష్ట్రంలోని నిరుపేదలకు అండగా నిలుస్తున్న సీఎం జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని వారికి సూచించారు. సామాజిక సాధికారతను కోరుకునే జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. మోసకారి మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దని ఓటర్లకు జాగ్రత్తలు తెలిపారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎమ్మెల్సీ మంగమ్మ, అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, కౌన్సిలర్లు,వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ నాయకులు



కాంగ్రెస్ నాయకులను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న బీఎస్ మక్బూల్ అహ్మద్

తనకల్లు: బొంతలపల్లికి చెందిన పలువురు టీడీపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఆయన కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు నచ్చి వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు టీడీపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, యువనేత గిరిష్‌కుమార్‌రెడ్డి, నాయకులు అమూల్యనాథ్‌రెడ్డి, ఎంబీ నరసింహులు, బీఎస్ తబ్రేజ్, బాబాజాన్ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: మారిశెట్టిపల్లికి చెందిన కాంగ్రెస్ మండల కన్వీనర్ ఎంఆర్ ఆంజనప్ప, నాయకులు బయ్యారెడ్డి సహా పలువురు కాంగ్రెస్, టీడీపీ నాయకులు కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో శనివారం రాత్రి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మక్బూల్ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బసిరెడ్డి అనిత, విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథనాయుడు, రైతు విభాగం కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, నాయకులు కళ్లిపల్లి శ్రీనివాసులు, బావాఖాన్,అల్లాపల్లి రామాంజనేయులు, స్కూల్ చైర్మన్ హరి, కిష్టమూర్తి, తిమ్మయ్య, పోలిస్ రెడ్డెప్ప, మేకల రామాంజనేయులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు

కదిరి టౌన్: రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న జగనన్న ఆశయాలు నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ రాజేంద్ర యాదవ్‌తో పాటు బాబ్జాన్, వీరాంజి, అఖిల్, మురళి, వెంకటేష్, గంగాధర్, ప్రమోద్, కృష్ణనాయక్, మహమ్మద్ అలీ ప్రకటించారు.వారికి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు. రాజేంద్ర మాట్లాడుతూ నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలను అవసరమయ్యే పుస్తకాలు,యూనిఫాంతో పాటు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తయారుచేసి ఇంగ్లిష్ మీడియం చదువులు చదివిస్తున్న జగనన్నను ముఖ్యమంత్రి చేయడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. సున్నపుగుట్ట తండాకు చెందిన బెస్త సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల చంద్ర, బద్దే నరసింహులు నాయక్ వైఎస్సార్‌సీపీలోకి చేరారు.



బెస్త సంఘం జిల్లా కార్యదర్శికి పార్టి కండువా వేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్



మాట్లాడుతున్న రాజేంద్ర యాదవ్

జగనన్నతోనే గ్రామాల అభివృద్ధి

తాడిమర్రి: తాడిమర్రి, మోదుగులకుంట, మర్రిమాకులపల్లి, ఎం.అగ్రహారం, చిల్లవారిపల్లిల్లో ఆదివారం వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం విస్తృత ప్రచారం చేశారు. సీఎం జగన్ ప్రజా సంక్షేమం కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మోదుగులకుంటలో యువజన మండల కన్వీనర్ సిద్దే మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ఎంపీ బోయ శాంతమ్మను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈవీఎం నమూనాలను చూపిస్తూ ఓటు వేయడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు మేదిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మేదిరెడ్డి కృష్టారెడ్డి, సిద్దే రవీంద్రరెడ్డి, శంకర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముదిగుబ్బ: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థిని బోయ శాంతమ్మను గెలిపించుకుందామని సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ముదిగుబ్బలోని 11,12,13 వార్డులలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. నాయకులు చంద్రాయుడు, భాస్కర్, వెంకటేశ్వర్‌రెడ్డి, కసిరెడ్డి క్రిష్టారెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, లక్ష్మీదేవి, జయమ్మ, పక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నా.

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

బత్తలపల్లి: జగనన్నతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, తిరిగి ఆయన్ని సీఎంను చేసుకుందామని వైఎస్సార్‌సీపీ మండల నేతలు ప్రజలను కోరారు. ఆదివారం జలాలపురం, సంగాల, వరదాపురం, విశ్వనాథపురం, చిన్నేకుంటపల్లి, ఓబుళాపురం, పోట్లమర్రి, వేల్పుమడుగు, బత్తలపల్లిలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మలకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు కోటి సురేష్, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సర్పంచులు సానే జయచంద్రారెడ్డి, చెడిపోతుల గోపాల్, రాజశేఖర్‌రెడ్డి, అక్కిం దామోదర్, ఎంపీటీసీ సభ్యులు బొద్దు నాగేంద్ర, తప్పెట ఆంజనేయులు, యోగానంద ఆచారీ, బిల్లే సూరీ, మండల నారాయణ పాల్గొన్నారు.



జ్వాలాపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

వైఎస్సార్‌సీపీలో చేరిక



తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన కేఎస్ పాళ్యం టీడీపీ నాయకులు

కనగానపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఆదివారం కేఎస్ పాళ్యం గ్రామానికి చెందిన టీడీపీ నేతలు మాల పోలయ్య, అనిల్‌కుమార్, కమలమ్మ, సత్తార్ సాబ్, ఎరికల రామన్న, హరిజన ముత్యాలన్న, రామన్న, మంగలి వెంకటేశు పార్టీని వీడారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గుంతపల్లి, కొండపల్లి గ్రామాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు బోయ నరసింహ, అరవింద్, కట్టుబడి పరమేష్ తదితరులు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువాలు వేయించుకున్నారు. జగనన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు మెచ్చి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వారు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నేతలు లాయర్ నాగన్న, ఎంపీటీసీ ఆది, సర్పంచ్ అంజినప్ప, నరసింహులు పాల్గొన్నారు.

బీజేపీ సభతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు



విలేకరులతో మాట్లాడుతున్న అశ్వర్థనారాయణ

ధర్మవరం అర్బన్: ధర్మవరంలో బీజేపీ సభతో ప్రజలకు ఒరిగిందేమీలేదని, ప్రధానంగా చేనేతలకు జీఎస్టీ మినహాయింపు ప్రకటన చేస్తారోమోనని ఆశించామని, కానీ అలాంటిదేమీ జరగలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థనారాయణ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ధర్మవరంలో అమిత్‌షా, చంద్రబాబు సభ నిర్వహించినా ప్రజలకు, ముఖ్యంగా ధర్మవరానికి సంబంధించి ఏ అంశాన్ని ప్రస్తావించలేదన్నారు. జీఎస్టీ మినహాయింపుపై కేంద్ర మంత్రి అమిత్‌షా ప్రకటన చేస్తారనుకుంటే హుసేనప్ప తాడిమర్రికి వెళ్లిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు. సత్యకుమార్ తన వాపు, డాబు చూపేందుకే సభ పెట్టినట్లుందని విమర్శించారు. మీటింగ్‌కు అయిన ఖర్చుతో రెండు, మూడు కాలనీలు అభివృద్ధి చేయవచ్చన్నారు. జీఎస్టీ గురించి మాట్లాడే అర్హత లేని చంద్రబాబు దాని గురించి మాట్లాడుతున్నారన్నారు. ధర్మవరం ప్రజలందరికీ చెవిలో పూలు పెట్టిపోయేందుకు వచ్చారని విమర్శించారు. చేనేతలు, బీసీలు ఇప్పటికైనా మేలుకోవాలని బీజేపీ అభ్యర్థి చేస్తున్న మాయలను నమ్మి మోసపోవద్దని సూచించారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ కార్యకర్తలు



ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

కనగానపల్లి: గుంతపల్లి, కొండపల్లికి చెందిన టీడీపీ కార్యకర్తలు బోయ నరసింహ, అరవింద్, కట్టుబడి పరమేష్ తదితరులు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీ కండవాలు వేయించుకున్నారు. జగనన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు మెచ్చి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వారు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నేతలు లాయర్ నాగన్న, ఎంపీటీసీ ఆది, సర్పంచ్ అంజినప్ప, నరసింహులు పాల్గొన్నారు.

9న ఖాద్రీ ఆలయంలో బహిరంగ వేలం

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తలనీలాల సేకరణ, కూరగాయల సరఫరా, భూముల సాగు తదితర హక్కుల కోసం ఈనెల 9న బహిరంగ వేలం, ఇ-టెండర్, సీల్డ్ టెండర్ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ వి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. . వివరాలకు 9000490670 నంబరులో సంప్రదించాలన్నారు.